# రాష్ట్ర సాఫ్ట్‌బాల్ క్రీడా విజేతలకు అభినందనలు

**- సత్కరించిన ప్రాంతీయ అధికారి ఎం.సత్యనారాయణ**



**విద్యార్థులను అభినందిస్తున్న దృశ్యం**

నిజామాబాద్ స్పోర్ట్స్ (ప్రభన్యూస్)

తెలంగాణ గిరిజన ఏకలవ్య గురుకుల మోడల్ పాఠశాల ఇందల్వాయి క్రీడాకారులు ఈ నెల 2 నుంచి 5 వరకు ఆదిలాబాద్ జిల్లాలో ఇందిరా ప్రియదర్శిని స్టేడియంలో జరిగిన స్కూల్ గేమ్స్ రాష్ట్ర యూ-17 సాఫ్ట్ బాల్ బాలికల పోటీలలో దేగావత్ నిఖిత రజిత పతకం, ఈ నెల 16 నుండి 18 వరకు సిద్దిపేట జిల్లా వేద ఇంటర్నేషనల్ స్కూల్ లో జరిగిన స్కూల్ గేమ్స్ అండర్-14 రాష్ట్ర సాఫ్ట్ బాల్ పోటీలలో లో లేఖవత్ ప్రియాంక, దేగావత్ ప్రియాంక రజత పతకం సాధించిన క్రీడాకారులను, ఇందుకు కృషి చేసిన పాఠశాలల వ్యాయామ ఉపాధ్యాయులు సుష్మ ను తెలంగాణ గిరిజన గురుకుల పాఠశాల మెదక్, నిజామాబాద్ జిల్లా ప్రాంతీయ అధికారి ఎం.సత్యనారాయణ అభినందించారు. ఈ సందర్భంగా క్రీడాకారులు ఉద్దేశించి తెలంగాణ గిరిజన గురుకుల పాఠశాలలో క్రీడలకు ఎంతగానో ప్రోత్సహిస్తున్నామని అన్నారు. చదువుతోపాటు క్రీడల్లో ప్రతి ఒక్కరూ రాణించాలని అన్నారు. ఉదయం సాయంత్రం వేళల్లో తప్పకుండా ఏదో ఒక క్రీడలు పాల్గొనాలని విద్యార్థులకు సూచించారు. వ్యాయామ ఉపాధ్యాయులు సుష్మ నేర్పిన మెళు కువలు నేర్చుకొని మరింత ముందుకు వెళ్లాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ విల్లా స్టిల్స్ పాల్గొన్నారు.